

ట్రాఫిక్ నిర్వహణకు పటిష్ట చర్యలు

ప్రజాశక్తి -నెల్లూరు

నగర వ్యాప్తంగా ట్రాఫిక్ నిర్వహణకు అవసరమైన చర్యలను ప్రణాళి కాబద్ధంగా చేపట్టాలని నగర పాలక సంస్థ కమిషనర్ సూర్యతేజ పోలీసు శాఖ అధికారులకు సూచించారు. ట్రాఫిక్ నిర్వహణ అంశంపై కార్పొరేషన్ కమిషనర్ కార్యాలయంలో సమీక్షా సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిర్వహ ణకు అవసరమైన ప్రాంతాల్లో రోడ్ల మౌలిక వసతులపై తీసుకోవాల్సిన చర్యలను నివేదించాలని సూచించారు. నగర డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి, 4 వ నగర సి.ఐ రోశయ్య, సౌత్ ట్రాఫిక్ సి.ఐ వెంకటేశ్వర్లు, నార్త్ ట్రాఫిక్ సి.ఐ రామ కష్ణ పాల్గొన్నారు.

ట్రాఫిక్ పోలీసులతో చర్చిస్తున్న కమిషనర్

'సీతారాం'దేశ రాజకీయాల్లో వేగుచుక్క..!

- అత్యంత ప్రభావంతమైన నేత
- దేశ యువత ఆదర్శంగా భావిస్తోంది
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- రాజకీయ పక్షాలు ఘన నివాళి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సీతారాం ఏచూరి దేశ రాజకీయాలకు వేగుచుక్కగా నిలిచారని, నేటి యువత అయనను ఆదర్శంగా భావిస్తోందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన సీతారాం ఏచూరి సంతాప సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సీతారాం ఏచూరి మరణించిన తరువాత దేశ రాజకీయాల్లో, ప్రధానంగా యువకుల్లో అత్యున్నత నేతను కోల్పోయామనే బాధ ఉందన్నారు. సిపిఎం, వామపక్ష పార్టీ నేతలు, కార్యకర్తలే కాదని, దేశంలో ప్రత్యామ్నయ రాజకీయాలు, సమసమాజం కావాలని కోరుకునే ప్రతి ఒక్కరూ ఆవేదనకు గురవుతున్నారన్నారు. సోషల్ మీడియాల్లో ఆయన ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. గొప్ప నాయకుడిని దేశం కోల్పోయిందన్నారు. ప్రధాని మోడీ వైఫల్యం చెందిన తరువాత ప్రత్నామ్నయంగా ఏచూరిని చూశారన్నారు. భ్రష్టుపట్టిన రాజకీయాల్లో ప్రతి ఒక్కరూ ఏచూరిని ప్రశ్నిస్తున్నారన్నారు. యాభై, అరవై సంవత్సరాల్లో విద్యార్థి దశ నుంచి పార్టీ ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యునిగా తనకంటూ ప్రత్యేక స్థానం పొందిన వ్యక్తి ఏచూరి అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎలాంటి మచ్చ లేని గొప్ప నేత ఆయన అన్నారు. బిజెపితో సహా దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ఏచూరి గొప్పతనాన్ని కొనియాడుతున్నారు. ఆయనతో కలిసి 12 సంవత్సరాలు పనిచేశానని, శక్తి, సామర్థ్యాలు దగ్గరుండి చూశానన్నారు. అవినీతికి తావు లేకుండా నిజాయతీ గల నాయకులు కమ్యునిస్టులు ఎక్కువగా ఉంటారన్నారు. కమ్యునిస్టు ఉద్యమానికి భవిష్యత్తు లేదని అనుకునే రోజుల్లో 1970లో రాజకీయాల్లోకి వచ్చిన ఏచూరి జెఎన్‌టియు యూనివర్సిటీలో ఎస్ఎఫ్ఐ నాయకుడిగా ఎదిగారన్నారు. 1977లో ఏమర్జెన్సీ సమయంలో ఆయనను తొలిసారి కలిశానని, చదువు, పోరాటం పేరుతో ఎస్ఎఫ్ఐ ఆవిర్భవించిందని, ఆ ఉద్యమం నుండి వచ్చిన గొప్పనాయకులు ఏచూరి అన్నారు. ప్రపంచ దేశాల్లో అనేక సంక్షోభ సమయంలో ఆయన చూసిన చొరవ మరవలేనిదన్నారు. రాజకీయాల్లో అత్యంత మేధావిగా దేశంలోని ఎదిగారన్నారు. పార్లమెంట్‌లో ఆయన చేసే ప్రసంగాలు అందరిన్ని ఆకట్టుకునేలా ఉండేవన్నారు. ఎపి నుంచి ఏ సమస్యతో వెళ్లినా ఆయన దానిని నిరంతరం పరిశీలిస్తుంటారన్నారు. 12 సంవత్సరాలు పార్లమెంట్‌లో ఆయన చేసిన ప్రసంగాలు ఇతర పార్టీ నేతలను ఆలోచింపచేశాయన్నారు. సోవియట్ పతనం తరువాత అది తాత్కాలికమేనని, 1992లో చెన్నయ్‌లో జరిగిన 14వ జాతీయ మహాసభల్లో తీర్మానం ప్రవేశపెట్టారన్నారు. ఒకప్పుడు విద్యార్థులు తమ వ్యక్తిగత జీవితాలు గురించే స్థాయి నుంచి దేశం గురించి ఆలోచించే పరిస్థితులు వచ్చాయన్నారు. సీతారాం ఏచూరి ఆశయాలు ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలన్నారు. డిసిసి అధ్యక్షులు చేవూరి దేవకుమార్‌రెడ్డి మాట్లాడుతూ సీతారాం ఏచూరిని ఇటీవల కలిశానని, ఎపి అన్నా, తెలుగువారన్న ఆయనకు ఎక్కువ ప్రేమ అన్నారు. ఈ రోజుల్లో ఇలాంటి నాయకులు ఉంటారా అనే అనుమానం కలుగుతుందన్నారు. ఇటీవల కాలంలో దేశ రాజకీయాల్లో ఏచూరి కీలకంగా వ్యవహరించారని, కాంగ్రెస్‌పార్టీ పేద ప్రజలకు అనుకూలంగా పనిచేశాలా ఆయన ప్రభావం ఉందన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ ఏచూరి మరణం దేశ రాజకీయాలకే కాదని, ప్రపంచ కమ్యునిస్టు నేతగా ఎదిగారన్నారు. ప్రపంచంలో ఎక్కడా రాజకీయ సంక్షోభం వచ్చినా ఆయన మార్గం చూపే వారన్నారు. అంతర్జాతీయ ప్రజా స్వామ్యవాదిగా ఎదిగా రన్నారు. 2015లో పార్లమెంట్‌లో రాష్ట్రపతి ప్రవేశపెట్టిన తీర్మానానికి వ్యతిరేకంగా ఏచూరి మాట్లాడారని, ఆయన చెప్పిన దానికే పార్లమెంట్ ఆమోద ముద్రవేసిందన్నారు. సంతాప సభకు సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అధ్యక్షత వహించారు. జనసేన నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యదర్శి రాంబాబు, మాజీ ఎంఎల్‌సి విటపు బాలసుబ్రమణ్యం, బిఎస్‌పి జిల్లా నాయకులు జానకీ ప్రసాద్, విసికె పార్టీ జిల్లా నాయకులు ఎంబేటి జయరాజ్, ప్రముఖ న్యాయవాది అబ్బుయ్‌రెడ్డి, జెఎస్ ట్రస్ట్‌ఛైర్మన్ చంద్ర రాజగోపాల్, పిపిసి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు, సిపిఎం నాయకులు అన్నపూర్ణమ్మ, మస్తాన్‌బీ, రెహనాబేగం, పాల్గొన్నారు.

సంతాప సభలో మాట్లాడుతోన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, వేదికపై వివిధ రాజకీయపార్టీల నేతలు

ఏచూరి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న విఎస్‌ఆర్, రాజకీయ పార్టీల నాయకులు

ప్రజల భాగస్వామ్యంతో 'స్వచ్ఛత' కార్యక్రమాలు : కలెక్టర్

ప్రజాశక్తి -నెల్లూరు

జిల్లాలో స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ ఓ.ఆనంద్ పిలుపు నిచ్చారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో కలెక్టర్ ఓ.ఆనంద్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అరుణమ్మ మొక్కలు నాటారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. . జిల్లాలో పారిశుధ్యం నిర్వహణ, వ్యర్థాలను డంపింగ్ యార్డులకు తరలించడం తదితర కార్యక్రమాలు జరుగు తాయన్నారు. జిల్లా పరిషత్ సిఇఒ కె.కన్నమనాయుడు, డిప్యూటీ సిఇఒ చిరంజీవి, జిల్లా పంచాయతీ అధికారి సుస్మిత, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మొక్క నాటుతున్న కలెక్టర్ ఆనంద్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమాలలో భాగంగా రెండో రోజు నెల్లూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక 20 వ డివిజన్ కావేరి నగర్ హనుమాన్ జంక్షన్ ప్రాంతంతో పాటు 13 వ డివిజన్ జగదీష్ నగర్ మున్సిపల్ పార్కు ప్రాంగణంలో బుధవారం మొక్కలు నాటారు. కమిషనర్ సూర్యతేజ హాజరయ్యారు.

కందుకూరు : మండలంలోని పందలపాడు గ్రామంలో బుధవారం జరిగిన స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా సచివాలయం ప్రాంగణంలో మొక్కలు నాటడం నాటారు. సచివాలయం సెక్రెటరీ గీత తో కలిసి నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే మొక్కలు నాటారు. గ్రామ పార్టీ అధ్యక్షులు కూనం సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత దంత పరీక్షలు

ప్రజాశక్తి-నెల్లూరు :నేటి బాలలే రేపటి పౌరులని, అలాంటి బాలల ఆరోగ్యంపై మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అందులో భాగంగా పలు పాఠశాలల్లో ఉచితంగా ఆరోగ్య శిభిరాలు నిర్వహిస్తుందని మెడికవర్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సీనియర్ డెంటల్ కన్సల్టెంట్ డాక్టర్ కిరణ్మయి రెడ్డి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ్ కీర్తి అన్నారు. సంతపేటలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్లో బుధవారం మెడికవర్ యాజమాన్యం విద్యార్థులకు ఉచితంగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపల్ వి. సురేష్, డీన్ గణేష్, ప్రైమరీ ఇంఛార్జ వైష్ణవి, ప్రీ ప్రైమరీ ఇంఛార్జ్ అరుణ ఆధ్వర్యంలో మెడికవర్ డెంటల్ కన్సల్టెంట్ డాక్టర్ కిరణ్మయి రెడ్డి, చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఉదయ కీర్తి పాల్గొన్నారు.

'కాకాణి'కి వైసిపి జిల్లా పగ్గాలు..!

జగన్మోహన్‌రెడ్డితో నేతలు భేటి - 'అనిల్' బాధ్యతల నుంచి దూరం

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

వైసిపి జిల్లా అధ్యక్షులు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించారు. బుధవారం తాడేపల్లిలోని ఆయన నివాసంలో జిల్లాలోని ముఖ్యనేతలతో ప్రత్యేకంగా భేటి అయ్యారు. జిల్లాలో జరుగుతోన్న రాజకీయ పరిణామాలు పార్టీ పరిస్థితులు గురించి అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు జిల్లాలో పార్టీని బలోపేతం చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలనే విషయంపై చర్చించినట్లు తెలిసింది. ఇప్పటి వరకు జిల్లా అధ్యక్షులుగా ఉన్న ఎంఎల్‌సి పి.చంద్రశేఖర్‌రెడ్డి స్థానంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి బాధ్యతలు అప్పగించినట్లు తెలిసింది. నెల్లూరు నగర నియోజకవర్గ బాధ్యతలు చూడాలని మాజీ మంత్రి పి.అనిల్‌కుమార్‌యాదవ్‌ను కోరినట్లు సమాచారం. అందుకు అయన అంగీకరించలేదని తెలిసింది. తాను బాధ్యతలు తీసుకోలేనని చెప్పడంతో పి. చంద్రశేఖర్‌రెడ్డికి నగర నియోజ కవర్గ బాధ్యతలు అప్పగించారు. జగన్ చెప్పడంతో చంద్రశేఖర్‌రెడ్డి అంగీకరించినట్లు సమాచారం. నెల్లూరురూరల్ నియోజవర్గ బాధ్య తలను ఆనం విజయ కుమార్‌రెడ్డికి అప్పగించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా ఆదాల ప్రభాకర్‌రెడ్డిని నియమించినట్లు తెలిసింది. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలోని రెండు నియోజకవర్గాలకు పరిశీలకులుగా అనిల్‌కు మార్‌ను నియమించారు. వైసిపి జిల్లాలో తీవ్రమైన సంక్షోభం ఎదుర్కొంటుంది. కార్పొరేటర్లు,, నేతలు పార్టీని వీడి టిడిపిలోకి వెళుతున్నారు. ఇలాంటి సమయంలో జగన్ తన కొత్త టీమ్‌ను ప్రకటించారు. జగన్‌మోహన్‌రెడ్డితో జరిగిన సమా వేశంలో వైసిపి సీనియర్ నేతల విజయసాయిరెడ్డి, .సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ ఎంఎల్‌ఎలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, మేకపాటి విక్రమ్‌రెడ్డి, సంజీవయ్య, రామిరెడ్డి ప్రతాప్‌మార్‌రెడ్డి, ఎంఎల్‌సి మేరిగ మురళి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నెల్లూరు జిల్లా నేతలతో మాట్లాడుతున్న వైఎస్ జగన్మోహన్‌రెడ్డి

'ప్రకాశం' విద్యార్థుల దాతృత్వం

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థులు దాతృత్వం చాటుకున్నారు. కాలేజీ యాజమాన్యం రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిధుల సేకరణలో భాగంగా ఇటీవల లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చింది. దీన్ని స్ఫూర్తిగా తీసుకున్న విద్యార్థులు గత 4-5 రోజుల్లో లక్ష రూపాయలు వసూలు చేసి ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ " పి.ఇ.సి ఫౌండేషన్" తరపున విజయవాడ వరద బాధితుల అకౌంట్ కు బదిలీ చేశారని కరస్పాండెంట్ కంచర్ల రామయ్య బుధవారం తెలిపారు

అన్నదానం మిన్న

ప్రజాశక్తి-గుడ్లూరు

గుడ్లూరులోని కమ్మ పాలెం ,మిట్టపాలెం వినాయక విగ్రహ ల దగ్గర నిర్వాహకులు అన్నదానం బుధవారం నిర్వహించారు .గ్రామంలోని నలువైపుల నుంచి బీసీ, ఎస్సీ ,ఎస్టీ కాలనీ నుంచి సుమారు నాలుగువేల మందికి పైగా అన్నదానం కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వరద బాధితులకు సాయం

ప్రజాశక్తి -నెల్లూరు :విజయవాడ వరద భాదితులు ఆదుకునేందుకు అవెన్యూస్ సీనియర్ సెకండరీ స్కూల్ సామాజిక బాధ్యతగా స్పందించింది. ఆపదలో ఉన్న విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఆ స్కూల్ విద్యార్థులు తమ వంతు బాధ్యతగా తల్లిదండ్రుల సహకారంతో విరాళాలు సేకరించారు. మొత్తం రూ. 50000 స్కూల్ మేనేజ్మెంట్‌కు అందజేశారు. స్కూల్ మేనేజ్మె ంట్ తన సామాజిక బాధ్యతగా అదనంగా రూ. 50000 కలిపి మొత్తం లక్ష రూపాయలను వరద బాధితులు సహాయార్థం అవెన్యూస్ స్కూల్ కరస్పాండెంట్ పెనుబల్లి కష్ణ చైతన్య, చైర్మన్ పెనుబల్లి బాబు నాయుడు నెల్లూరు రూరల్ శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలిసి అందజేశారు. ఆ మొత్తాన్ని సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేయాలన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీకి ప్రతిపాదనలు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం :జిల్లా పరిధిలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహకారంతో అర్హులైన దివ్యాంగులకు బ్యాటరీ మోటరైజేడ్ ట్రై సైకిల్స్ పంపిణీకి ప్రతిపాదనలు తయారు చేస్తున్నట్లు ఎంపి సలహాదారు వి విశ్వం పేర్కొన్నారు. ఆయన వలేటివారిపాలెం వడ్డెరపాలెం, కొండసముద్రం, కూనిపాలెం, పోలినేనిపాలెం, అంకభూపాలపురం, వీరన్నపాలెం, పోలినేనిచెరువు తదితర గ్రామాలలో ఎంపీ వేమిరెడ్డి ఆదేశాల మేరకు పర్యటించి గ్రామాలలో సర్వే, పరిశీలన, గుర్తింపు కార్యక్రమాల ద్వారా ట్రై సైకిల్స్ కు అర్హులైన దివ్యాంగుల గుర్తింపు ప్రక్రియను చేపట్టారు. గ్రామ టిడిపి నాయకులు ఉన్నం సురేష్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా స్పోర్ట్స్ మీట్

ప్రజాశక్తి -కందుకూరు : కందుకూరు కోటారెడ్డి నగర్ శ్రీ చైతన్య టెక్నో స్కూలులో బుధవారం స్పోర్ట్స్ మీట్ బుధవారం జరిగింది. ఇంటర్నల్ స్పోర్ట్స్ మీట్లో వాలీబాల్‌తోపాటు కబడ్డీ, ఖోఖో, పరుగుపందెం, క్రికెట్ వంటి ఆటలు ఆడారు. ముఖ్య అతిథిగా పీడీ తొట్టెంపూడి సుబ్బారావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. శ్రీ చైతన్య స్కూలు ప్రిన్సిపల్ బి సురేష్ స్కూలు జెండాను ఎగురవేశారు. డీన్ జి బ్రహ్మయ్య స్పోర్ట్స్ జెండాను ఎగురవేశారు. ప్రిన్సిపాల్ బి సురేష్, డీన్ జి బ్రహ్మయ్య, సి బ్యాచ్ ఇన్‌ఛార్జి శివయ్య, అర్ఐ వై అనిల్ కుమార్ , కో ఆర్డినేటర్ జి శ్రీనివాసులు , పిఇటి కిషోర్ , ఏవో సురేష్ నాయిడు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న యువకుడు

గర్భిణికి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన వైనం

ప్రజాశక్తి-కందుకూరు : షేక్ ఖాజా ఒక చిరుద్యోగి. మానవత్వంతో ఖాజా చేసిన రక్త దానం అరుదైన రక్త గ్రూప్ కల మహిళకు ప్రాణనిలబెట్టింది. నెల్లూరు కు చెందిన మహిళ ప్రసవం కోసం కందుకూరు ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. రక్త హీనత వల్ల ఆమెకు కాన్పు చేయాలంటే ఆమెకు సంబంధించిన అరుదైన ఎబి- నెగెటివ్ రక్త గ్రూప్ రక్తం ఉంటేనే కాన్పు చేయగలమని వైద్యులు తెలిపారు. నెల్లూరు ప్రకాశం జిల్లాల్లోని బ్లడ్ బ్యాం కులలో ఆ గ్రూప్ రక్తం లేదు. ఆ మహిళ కుటుంబ సభ్యులు సంప్రదించగా ఆ గ్రూప్ రక్తం కల ఖాజా ఆమెకు రక్త దానం చేయడానికి అంగీకరించాడు. రక్తదానం చేసిన ఖాజాను పలువురు ప్రశంసించారు.

8.50 లక్షల ఎకరాలకు సాగునీరు :సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సోమశిల, కండలేరు ప్రాజెక్టులకు కింద తొలి పంటకు 8.50 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తామని, సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఎన్‌టిఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రస్తుతం సోమశిల, కండలేరులో 65 టిఎంసిలు నిల్వ ఉందన్నారు. శ్రీశైలం నుంచి మరో 15 నుంచి 20 టిఎంసిల కృష్ణా జలాలు తీసుకొస్తామన్నారు.. ఇటీవల ఇరిగేషన్ మంత్రి రామానాయుడుతో మాట్లాడి పోతిరెడ్డిపాడు నుంచి సోమశిలకు నీరు ఇవ్వాలని కోరామన్నారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - వలటివారిపాలెం :తను ఇష్టపడ్డ యువతి ప్రేమకు నిరాకరించిందని యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన వలేటివారిపాలెం మండలం బంగార కృపాలెంలో జరిగింది. స్థానికుల వివరాల ప్రకారం.. హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న యువతి జాతరకు 13వతేదీ ఇంటికి వచ్చింది. ఎవరూ లేని సమయంలో ఆ యువతి ఇంటికి వెళ్లి 'నిన్ను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకోవాలని డిమాండ్ చేశాడు. దీంతో ఆమె నిరాకరించి కేకలు వేసింది. దీంతో భయపడ్డ యువకుడు ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడు.

క్రీడాకారిణికి అభినందనలు

ప్రజాశక్తి-నెల్లూరు

భూటాన్ దేశంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ 'ఆట్యా-పాట్యా' ఛాంపియన్ షిప్ 2023-24 క్రీడా పోటీలల్లో పాల్గొని బంగారు పతకాన్ని సాధించిన స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలోని బివిఎస్ బాలికల పాఠశాల 10వ తరగతి విద్యార్థిని తుమ్మల పూజితను కమిషనర్ సూర్యతేజ అభినందించారు. బుధవారం కమిషనర్ క్యాంపుకార్యాలయంలో ఆ విద్యార్థినిని ఘనంగా సన్మానించారు. కమిషనర్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాల విద్యార్థినిగా విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూనే క్రీడల్లో అంతర్జాతీయ స్థాయికి ఎదగడం ఆదర్శనీయం అని ప్రశంసించారు.

ఉద్యమ నాయకులపై కేసులు కొట్టివేత

ప్రజాశక్తి-నెల్లూరు :సిపిఎస్ ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉద్యోగ ఉపాధ్యాయులు నిర్వహించిన ఉద్యమంలో జిల్లాకు చెందిన సిపిఎస్ ఉద్యమ నాయకులైనబిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శిమాస ప్రసాద్, ఖాజా రహంతుల్లా, ధనరాజ్, చంద్ర మౌళి, మల్లికార్జున లపై ఆగస్టు 29-2022వ తేదీన నెల్లూరు చిన్న బజార్ పోలీసులు అక్రమ కేసులను బనాయించారు. అప్పటినుండి ఈరోజు వరకు పోలీసులు ఎన్ని ఇబ్బందులు , కేసులకు వెరవకొండ, వాటినీ న్యాయస్థానంలో సుదీర్ఘకాలం ఎదుర్కొన్నామని,,ఈరోజు అక్రమ కేసులను న్యాయస్థానం కొట్టివేయడం శుభపరిణామం అని బిటిఎ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస ప్రసాద్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు

గురుకుల పాఠశాలలో పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు :రూరల్ నియోజకవర్గ పరిధిలోని అక్కచెరువుపాడు ప్రాంతంలోని మైనారిటి గురుకుల పాఠశాలను రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి బుధవారం సందర్శించారు. టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి,30, 31వ డివిజన్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

కందుకూరులో పారిశుధ్య పనులు

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె అనూష సూచనల మేరకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ ద్వారా పారిశుధ్య సిబ్బందితో సుల్తాన్ మొహిద్దిన్ నగర్ ,చుట్టుగుంట ఏరియా, విక్కీలపేట రోడ్, సంతోష్ నగర్, నాంచారమ్మ కాలనీ నందు గల మురుగు కాలువలను శుభ్రం చేయించారు.

హనుమంతరావుకు తృతీయ బహుమతి

ప్రజాశక్తి-కందుకూరు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా స్వర్ణోత్సవాలలో భాగంగా జిల్లాస్థాయి ఉపాధ్యాయులకు ఆటల పోటీలు నిర్వహించారు. మండలంలోని అయ్యవా రిపల్లెలో ఎస్ జి టి ఎంపియుపిఎస్ ముతకని హనుమంతరావు ఉపాధ్యాయులకు తతీయ బహుమతి పొందారు. మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోశాధికారి, మండల యూనిట్ సభ్యులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు అభినందనలను తెలిపారు. జిల్లాస్థాయిలో బహుమతి రావటం సంతోషంగా ఉందని జిల్లా కార్యదర్శి గౌరవాధ్యక్షుడు పొన్నగంటి వెంకటేశ్వర్లు కి లారి వెంకటేశ్వర్లు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

మాజీ ఎంపిటిసి కొండారెడ్డి హఠాన్మరణం

నివాళి అర్పించిన మాజీ మంత్రి 'మానుగుంట'

ప్రజాశక్తి - వలేటివారిపాలెం

మాలకొండ దేవస్థానం పాలకవర్గం మాజీ చైర్మన్, మాజీ ఎంపిటిసి వరికూటి కొండారెడ్డి హఠాన్మరణం పట్ల మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు వరికూటి కొండారెడ్డి (58) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో కొండారెడ్డి భౌతిక కాయాన్ని ఆయన స్వగ్రామం వలేటివా రిపాలెం మండలం అమ్మపాలెం గ్రామానికి తీసుకొచ్చారు. సమాచారం అందుకున్న మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి బుధవారం అమ్మపాలెం గ్రామానికి వెళ్లి కొండారెడ్డి భౌతిక కాయం వద్ద నివాళి అర్పించారు. రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించిన వరికూటి కొండారెడ్డి మతి తనకు తీరని లోటు అని, మంచి వ్యక్తిని కోల్పోయానని మహీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన కొండారెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట మండల వైసిపి అధ్యక్షులు పరిటాల వీరాస్వామి, జెడ్‌పిటిసి పతినిధి ఇంటూరి హరిబాబు, మండల వైసిపి నాయకులు కట్టా హనుమంతరావు, కాకు వెంకటస్వామి, అనుమోలు వెంకటేశ్వర్లు, అనుమోలు లక్ష్మీనరసింహం, ఇరపని సతీష్, వింజం వెంకటేశ్వర్లు, చెన్నిబోయిన ఓబుల కొండయ్య, పల్లాల వెంకటేశ్వర రెడ్డి ఉన్నారు.



కుక్కల దాడిలో చిన్నారికి తీవ్రగాయాలు

ప్రజాశక్తి - లింగసముద్రం :వీధి కుక్కల దాడిలో 11 నెలలు చిన్నారి తీవ్రంగా గాయపడిన సంఘటన బుధవారం జరిగింది. లింగసముద్రం మండలం, తిమ్మారెడ్డి పాలెం పంచాయతీ పరిధిలోని సింగరపాలెం గ్రామానికి చెందిన నలగంగు వెంకట రమణయ్యకు ఇద్దరు కుమారులు ఉన్నారు. చిన్న కుమారుడు వెంకట సాకేత్ రెడ్డి(11 నెలలు) ఇంటి వద్ద మంచంలో పడుకుని పెట్టి పెద్దబ్బాయిని ఉంచాడు. తల్లి ఇంట్లో పనులు చేసుకుంటున్న సమయంలో వీధి కుక్కలు దాడి చేయడంతో పెద్ద కుమారుడు పరుగులు తీశాడు.మంచంలో ఉన్న చిన్న కుమారుడుపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. అబ్బాయి ఏడుపు విని తల్లి బయటికి రావడంతో అప్పటికే వీధి కుక్కలు అబ్బాయిని గాయపరిచాయి .కంటి భాగంలో తీవ్రంగా గాయమైంది. దీంతో హుటా హుటిన బాలుడిని కందుకూరు తరలించగా అక్కడి నుంచి మెరుగైన వైద్యం కొరకు ఒంగోలుకు తీసుకెళ్లారు. గ్రామంలో వీధి కుక్కలు బెడద ఎక్కువగా ఉన్న అధికారులు, ప్రజా ప్రతి నిధులు గానీ ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతు న్నాయి.అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

తీవ్రంగా గాయపడ్డ చిన్నారి

వరద బాధితులకు విరాళాలు

ప్రజాశక్తి-కందుకూరు : ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు పిలుపుతో విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు పలువురు నాయకులు, కాంట్రాక్టర్లు, వివిధ సంస్థల ప్రతినిధులు విరాళాలు అందిస్తున్నారు. కందుకూరులోని బిఆర్ ఆక్స్‌ఫర్డ్‌విద్యాసంస్థల మేనేజ్ మెంట్, టీచర్లు, విద్యార్థులు కలిపి రూ. 2,76,063 ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి బుధవారం అందజేశారు. కొంతమంది విద్యార్థులు తమ పాకెట్ మనీని విరాళంగా ఇచ్చారని విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ వివరించారు. ఆ చిన్నారులను ఎమ్మెల్యే పలకరించి మాట్లాడి ప్రత్యేకంగా అభినందించారు. గుర్రంవారిపాలెంకు చెందిన టిడిపి నాయకుడు దామా వెంకటేశ్వర్లు లక్ష రూపాయల విరాళాన్ని అందించారు.కందుకూరు మండలం పందలపాడు గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రామాల వెంకటకష్ణారెడ్డి 50వేలు, కందుకూరు పట్టణానికి చెందిన సత్యసాయి జ్యుయెలర్స్ అధినేత కాకుమాని ప్రవీణ్ కుమార్ 25 వేల రూపాయలు విరాళాన్ని ఎమ్మెల్యేకు అందించారు. పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఆక్స్ఫర్డ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు బాలభాస్కర్ ఉన్నారు.

ఎంఎల్ఎ ఇంటూరికి చెక్కు అందిస్తున్న ఆక్స్‌ఫర్డ్ స్కూల్ యాజమాన్యం

డాక్యుమెంట్లు పోయినవి

వంజవాక అపర్ణజ్యోతి, తండ్రి **రమణారెడ్డి,** డోర్ నెం.25-10-236, కేశవులు నగర్, వేదాయపాళెం, నెల్లూరు. **తేదీ: 10-09-2024** న నా ఒరిజినల్ రిజిష్టరు **డాక్యుమెంట్లు నెంబర్లు 3213/1995** మరియు **3215/1995** నా ఇంటి వద్ద నుండి వేదాయపాళెం సెంటర్ జెరాక్స్ కొరకు మోటారు బైకులో తీసుకొని పోవుచుండగా మార్గమధ్యలో జారిపడిపోయినవి. ఈ ఒరిజినల్ రిజిష్టరు డాక్యుమెంట్లు ఎవ్వరికైనా దొరికినయెడల ఈ క్రింది అడ్రస్సుకు తెలిపి తగిన పారితోషికం పొందగలరు.

వంజవాక అపర్ణజ్యోతి, తండ్రి **రమణారెడ్డి**
డోర్ నెం.25-10-236, కేశవులు నగర్,
వేదాయపాళెం, నెల్లూరు. సెల్: **92472 56907**

నెల్లూరు 3వ అదనపు జిల్లా కోర్టులో
E.P.No. 776/2022
O.S.No. 119/2009
మల్లు గిరిధర్ రెడ్డి - డిక్రీ హోల్డరు
Vs
బండా శివప్రసాద్ రెడ్డి - జడ్జిమెంటు డెట్టార్

వేలంప్రకటన

పై నంబరున డిక్రీ హోల్డరు తన డిక్రీ బాకీ రాబట్టు కొనుటకు గాను ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని **తేదీ: 04-10-2024** న **ఉదయం 10.30 గం॥ల** మొదలు **సాయంత్రం 5.00 గం॥ల** మధ్య పై కోర్టులో కోర్టు వారిచే బహిరంగ వేలము వేయబడును. కావున పాట దారులు ఎవ్వరైననూ సదరు వేలం పాటలో పాల్గొనవచ్చును.

ఆస్థిషెడ్యూలు

Nellore Registration District - Nellore Sub Registration, Nellore City, Kothuru Panchayat, Maheswarinagar, Comprised in Sy.No:183, Nellore Bit-1, Plot No.25, Extent of 48 Ankanams and 44 Sq.ft Vacant Site, **Bounded by East:** Layout Road of 70 Feet, **South:** Nellore-Mulumudi Road of 50 Feet, **West:** The Balance of site in this plot of 70 feet and **North:** Plot No 26 of 50 feet.

DHR's Value : **Rs.22,00,000/-**
Field Assstant Value : **Rs.58,00,000/-**
Market Value : **Rs.31,77,644/-**
Date of Auction : **04-10-2024**

K.Raghunatha Reddy
Advocate for Dhr, Tekkemitta, Nellore.
Cell No: **99636 52426.**

CHANGE OF NAME

I, YEDDALA DIVYA (Old Name), Resident at Door No: 6/656, Jeenigulavari Veedi, Stonehousepet, Nellore-524002, SPSR Nellore Dt, AP. Here by declare that I have changed my name as **YEDDULA DIVYA** (New Name) W/o. GOPUVARAM VENKATA LAKSHMI NARAYANA REDDY.

దావాసమను
మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
O.S.No. 42/2024
కొత్తపల్లి సుజాత వగైరా - వాదులు
Vs
కొత్తపల్లి వెంకటేశ్వర్లు వగైరా - ప్రతివాదులు

To,
D10) **మన్నం రవితేజ,** తండ్రి **మన్నం శ్రీనివాస రావు** ఉరఫ్ **శ్రీనివాసులు,** ప్రైవేటు ఉద్యోగి, విక్కిరాలపేట గ్రామం, కందుకూరు మండలం, ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.

పై నెంబరు వ్యవహారములోని వాదులు దావా షెడ్యూలు దాఖలా ఆస్థులలో వారికి రావలసియున్న వాటాలను వారికి ఇప్పించమని కోరుచూ సదరు దావాను మీపై దాఖలు చేయగా, మీరు 10వ ప్రతివాదిగా ఉన్నారు. కోర్టు వారు మీకు పంపించి యున్న నోటీసులు మీకు జారీ కానందున, పై కోర్టు వారు మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా జారీ చేయమని పై కేసును **తేది: 04-10-2024 నకు** వాయిదా వేసియున్నారు. కావున మీరు **తేది: 04-10-2024 న ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ హాజరు పడి మీ యొక్క ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల పై వ్యాజ్యం మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

మరియు

పై దావాలోని వాదులు సదరు దావా షెడ్యూలు ఆస్తులు గురించి వ్యాజ్యం పరిష్కారమయ్యే వరకు మీరు ఎటువంటి అన్యాక్రాంత పరాదీనములు జరుపకుండా నివారించమని ఐ.ఎ.నెం.752/2024 ను దాఖలు పరిచియుండగా అందులో మీరు 10వ రెస్పాండెంటుగా ఉన్నారు. కావున పై పిటిషనులో కూడా పై తారీఖున అనగా **తేది: 04-10-2024 న ఉదయం గం॥ 10.30 నిముషములకు** పై కోర్టులో హాజరు పడి మీ ఆక్షేపణలు తెల్పుకోవలెను. లేనియెడల పై వ్యాజ్యం కూడా మీ పరోక్షమున తీర్మానించదరని ఇందుమూలంగా మీకు తెలియజేయడమైనది.

పై కోర్టు వారి ఆదేశానుసారం
ఇట్లు
షేక్.మస్తాన్ వలి, బి.ఎ., ఎల్.ఎల్.బి.,
పిటిషనర్లు / వాదులు తరపు న్యాయవాది, కందుకూరు.
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కంపసముద్రం రెవెన్యూలోని 447, 448, 451 సర్వే నెంబర్లలోని ప్రభుత్వ భూముల్లో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు యంత్రాల సహాయంతో మట్టి చెట్లను తొలగించి కబ్జాచేసేందుకు యత్నించారు. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ స్వప్న ఆ భూములను పరిశీలించి ప్రభుత్వ భూముల్లో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ భూముల్లో ఎవరైనా దౌర్జన్యంగా ప్రవేశిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆమెవెంట ఆర్ఐ సురేంద్ర, మండల సర్వేయర్ సుదర్శన్ రెడ్డి, వీఆర్ఓ రాజశేఖర్ ఉన్నారు.

సచివాలయాల్లో సందర్శిస్తాం..

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని 16 సచివాలయాల్లో జనసేన మండల పార్టీ సందర్శిస్తుందని ఆత్మకూరు నియోజకవర్గ జనసేన ఉపాధ్యక్షులు శ్రీనివాస్ భరత్, మండల అధ్యక్షులు ఉదయగిరి రవి బుధవారం తెలిపారు. అధికారులు అందుబాటులో ఉన్నారా.. లేదా.. స్థానిక ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని ఒక నివేదిక తయారు చేసి పార్టీ ముఖ్య నేతలు, పార్టీ ఇన్‌ఛార్జ్ నలిశెట్టి శ్రీధర్ దృష్టికి తీసుకుని వెళ్లి ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు నివేదికను అందించడం జరుగుతుందని తెలిపారు.

వరద బాధితులకు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఆత్మకూరు ప్రగతి ఇంగ్లీషు మీడియం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, పాఠశాల యాజమాన్యం కలిసి రూ.67,957లను అందజేశారు. విరాళాన్ని సేకరించిన మొత్తాన్ని ఆత్మకూరు డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారి గోపాల్ సమక్షంలో పాఠశాల కరస్పాండెంట్ ఎస్.రామ్మోహన్ రెడ్డి, ఎస్.అమరావతిలకు అందజేశారు. ఈ మొత్తాన్ని ఉపాస్య ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయనిధికి పంపిస్తామన్నారు.

కేన్సర్ రహిత 'కోవూరు'ను సాధిస్తాం..

ప్రజాశక్తి-కోవూరు : విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొడవలూరు మండల ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో బుధవారం నుంచి ప్రారంభమైన ఉచిత కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమానికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన మెడికల్ ఆఫీసర్లు, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లతో పాటు పెద్ద సంఖ్యలో టిడిపి నాయకులు హాజరయ్యారు. కొడవలూరు టిడిపి ఇన్‌ఛార్జ్ ముంగమూరు శ్రీధర్ రెడ్డి, ఎంపిడిఓ సుబ్రహ్మణ్యం, ఎపి ట్రాన్స్‌కో ఏఇ రాములు, టిడిపి మండల అధ్యక్షులు ఉయ్యాల శేందర్ రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శేఖర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బోధనా పద్ధతులు మెరుగుపడాలి

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించారు. ఎంఇఒ-2 ధనలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులు తరగతి గదిలో అనుసరించాల్సిన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకోవడానికి ఈ సమావేశాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సమావేశంలో హెచ్ఎం ఉపాధ్యాయులు, తదితరులున్నారు.

వంద రోజులు పని కల్పించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉపాధిహామీ పథకం లక్ష్యాల సాధనకు సిబ్బంది, క్షేత్ర సహాయకులు కృషి చేయాలని ఎంపిడిఓ ఐజాక్‌ప్రవీణ్ సూచించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో సిబ్బంది, క్షేత్ర సహాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రతి కుటుంబానికి వంద రోజుల పని కల్పించాలని, వేతనదారులు రూ.300 గిట్టుబాటు అయ్యే విధంగా కొలతల ప్రకారం పనులు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. ఎపిఒ, ఇసి, టిఎ, క్షేత్ర సహాయకులున్నారు.

ఎయిడ్స్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి-కావలి : ఎపి ఎయిడ్స్ నియంత్రణ విభాగం వారి ఆదేశాల మేరకు, నెల్లూరు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కావలి సార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా స్థానిక కెజిబివి జూనియర్ కాలేజీ ఆవరణంలో హెచ్.ఐ.వి., ఎయిడ్స్ నివారణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. సార్డ్స్ మేనేజర్ జె. రూత్ బేనోమి, కాలేజ్ ప్రిన్సిపల్, సార్డ్స్ సిబ్బంది హేమలత, అనిత, ప్రశాంతి, తదితరులున్నారు.

మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి

ప్రజాశక్తి-ఉదయగిరి : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా వివిధ శాఖల అధికారులు మొక్కలను నాటే కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. బుధవారం స్థానిక ఉపాధి హామీ పథకం కార్యాలయం ఆవరణం మండల పరిధిలోని తిరుమలపురం పంచాయతీలోని గుడి నరవ గండిపాలెం తదితర పంచాయతీలలో పలు గ్రామాలలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా ఎంపిడిఒ ఈశ్వరమ్మ, ఎంఇఒ, తోట శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి అమర్నాథ్ రెడ్డి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపి డిఒ ఈశ్వరమ్మ మాట్లాడుతూ ప్రతి తల్లి 4 మొక్కలు నాటాలని వాటి సంరక్షణ బాధ్యతగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యాశాఖ అధికారి స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని మొక్కలు నాటడం వల్ల పర్యావరణ కాలుష్యం బారిన పడకుండా మానవ జీవితాలు మెరుగుపడతాయన్నారు. కార్యక్రమంలో ఎపిఒ శ్రీనివాసులు, సర్పంచ్ కొల్లభోయిన కృష్ణ, కార్యదర్శి వెంకటరమణ, సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ సుధాకర్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం కొండబిట్రగుంట గ్రామపంచాయతీ మండల ప్రజాపరిషత్ పాఠశాలలో బుధవారం స్వచ్ఛత హీ సేవా మొక్కలు నాటే కార్యక్రమం పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి శ్రీరామ్‌గోపాల్ పాల్గొని మాట్లాడారు. సర్వేయర్ లక్ష్మీనంద, సచివాలయం సిబ్బంది, స్కూల్ టీచర్స్ పిల్లలు, పరుశు రమేష్, టిడిపి నాయకులు వాకా ప్రభాకర్ రెడ్డి, కుందుర్తి తిరుపతి, తదితరులున్నారు.

కావలి కెజిబివి విద్యార్థుల ఆధ్వర్యంలో ..

ప్రజాశక్తి-కావలి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన స్వచ్ఛత హీ సేవా 2024 కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా నెహ్రూ యువ కేంద్రం కోఆర్డినేటర్ ఆదేశాలతో బుధవారం కావలిలోని ముసునూరు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో మొక్కలు నాటారు. కళాశాల హెచ్.ఎం. సంధ్యారాణి, వివిధ స్వచ్ఛంద సంస్థల అధినేతలు ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు షేక్ ఖాదర్‌బీ, రహీం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ ఆలీం, వీ సేవా ఫౌండేషన్ చైర్మన్ వినయ్ కుమార్, గుడ్ మెన్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సోమిశెట్టి బ్రహ్మయ్య, సార్డ్స్ సంస్థ మెంబర్స్ బిలాలి, హేమ, మమత, స్కూల్ టీచర్స్, పిల్లలతో కలిసి మొక్కలు నాటారు.

ప్రజాశక్తి-అనంతసాగరం : స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా రెండో రోజున మండల అభివృద్ధి ప్రాంగణంలో ఎంపిడిఒ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో బుధవారం ఎంపిపి పెయ్యల సంపూర్ణమ్మ మొక్కలను నాటారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు మొక్కలు నాటినట్లు ఎంపిడిఒ మధుసూదన్ రావు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శోభ, మండల పరిషత్ విస్తరణ అధికారి డి.రమేష్, టైపిస్టు శశికళాధర్ శర్మ, పంచాయతీ కార్యదర్శి మోహన్ కిషోర్ పాల్గొన్నారు.

ఆటో యజమానులపై వేధింపులు మానుకోవాలి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఆటో యజమానులపై వేధింపులు మానుకోవాలని ఎఐటియుసి నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక ఆటో కార్మికులతో జిల్లా ఎఐటియుసి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం వాహన మిత్ర పథకాన్ని ప్రవేశపెట్టి ఆటోలపై కేసులు బనాయించి అంతకంత నిలువు దోపిడీ చేశారని విమర్శించారు. అనంతరం ఉదయగిరి ఎస్ఐ కర్నాటి ఇంద్రసేనా రెడ్డిని కలిసి కార్మికుల స్థానిక సమస్యలపై వినతిపత్రం అందజేసి పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఎస్ఐ త్వరలోనే మండలంలో అన్ని ఆటో కార్మికులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పడం సంతోషదాయకమన్నారు. కార్యక్రమంలో కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వైసిపి నాయకుల నిరసన

